• ముస్తాబైన వేయి స్తంభాలగుడి కల్యాణ మండపం..

హనుమకొండ జిల్లాలోని వేయి స్తంభాల గుడి కల్యాణ మండపం పునర్నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. ఇందుకోసం రూ.15 కోట్లు వెచ్చించారు. 2005లో పనులు ప్రారంభం కాగా తాజాగా పనులు పూర్తయి త్వరలో ప్రారంభోత్సవానికి ముస్తాబైంది.

37.5 లక్షల మందికి పోలియో చుక్కలు

- రాష్ట్రవ్యాప్తంగా 23,631 బూత్‌ల ద్వారా పంపిణీ
- జోగిపేటలో ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహా

జోగిపేటలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహా

పల్స్ పోలియో ఏర్పాట్లు

పోలియో బూత్‌లు :	23,631
మొబైల్ బృందాలు :	1077
ట్రాన్సిట్ పాయింట్స్:	925
రూట్ సూపర్‌వైజర్లు :	2705
ఏఎన్‌ఎంలు :	8754
ఆశ వర్కర్లు :	28160
అంగన్వాడీ వర్కర్లు :	35,700

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ)/అందోల్: పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 37,53,814 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా జోగిపేటలోని ఏరియా దవాఖానలో ప్రారంభించారు. రాష్ట్రంలో ఐదేండ్లలోపు చిన్నారులు 40.57 లక్షల మంది ఉన్నట్టు అధికారులు అంచనా వేశారు. వీరిలో 92.57 శాతం మందికి పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పోలియోరహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కల మందు వేయిస్తేనే ఆరోగ్యకర భారత్ సాకారం అవుతుందని తెలిపారు. సోమవారం నుంచి రెండు రోజులపాటు ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేయనున్నట్టు పేర్కొన్నారు. ఆదివారం అందుబాటులో లేనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పెండ్లి కూతురు తల్లికి రూ.25 వేల చెక్కు అందజేస్తున్న ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు

రూపాయి పెండ్లి.. అదిరిందండి!

సైదాబాద్, మార్చి 3: రూపాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ జంట ఆదర్శ వివాహం ఘనంగా జరిగింది. సంగారెడ్డికి దివ్యాంగురాలు ప్రవళిక, మేడ్చల్‌కు చెందిన మట్టా రమేశ్‌గౌడ్ ఆదర్శ వివాహానికి పలువురు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం సైదాబాద్ మొయిన్ రోడ్డుపై ఉన్న ఎస్బీఐ బిల్డింగ్ ఆర్యా ఈవెంట్స్ ఈ వేడుకకు వేదికైంది. హిందూ సంప్రదాయ పద్ధతిలో రూపాయి ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్‌కుమార్, అరుణ ఈ వివాహాన్ని జరిపించారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో 'రూపాయికే పెండ్లి' శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన వందలాది మంది గూగుల్ పే ద్వారా రూపాయి చెల్లించారని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీ కమ్యూనిటీ రెస్పాన్స్‌బులిటీ సర్వీస్ (సీఎస్‌ఆర్) ఫండ్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ పెండ్లి కూతురు తల్లికి రూ.25 వేలు చెక్కు అందజేశారు. వివాహానికి హాజరైన వారంతా కట్నకానుకలు చదివించారు. నిలోఫర్ కేఫ్ అధినేత ఏ బాబురావు అతిథులు, ఆహూతులకు స్నాక్స్ అందజేశారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

• నర్సంపేటలో కశ్మీర్ యాపిల్



వరంగల్ జిల్లా నర్సంపేటలో కశ్మీర్ యాపిల్ కాసింది. వన ప్రేమికుడు గోక రామస్వామి తన శాంతి వనంలో రకరకాల పూలు, పండ్ల మొక్కలు పెంచుతుంటారు. ఆరేండ్ల క్రితం కశ్మీర్ వెళ్లినప్పుడు యాపిల్ మొక్కను తీసుకొచ్చారు. ఇక్కడి వాతావరణంలో యాపిల్ మొక్కలు పెరుగవని చాలా మంది చెప్పినా ధైర్యం చేసి పెంచారు. ఇప్పుడా మొక్క విరగ కాసింది. - నర్సంపేట

నా భర్త బెట్టింగ్ మానాలి

సమ్మక్క భక్తురాలి విచిత్ర కోరిక



వరంగల్, మార్చి 3: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర హుండీల్లో భక్తుల విచిత్ర కోరికల చీటీలు బయటపడుతున్నాయి. 'నా భర్త బెట్టింగ్ మానివేయాలి... అక్క కొడుకుకు ఐఐటీలో సీటు రావాలి' అని ఓ భక్తురాలు రాసిన కాగితం హుండీ లెక్కింపులో ఆదివారం బయటపడింది. కోరిన కోర్కెలు తీర్చే తల్లి సమ్మక్క ఆ భక్తురాలి కోరిక తీరుస్తుందో లేదో చూడాలి మరి.

మహా శివరాత్రి శుభాకాంక్షలతో..
ఈనెల 8న బ్రహ్మాండమైన విడుదల

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ ఎ/సి - శాలిబండ | టివోలి - సికింద్రాబాద్
ఆర్.కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వై.జంక్షన్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
పివిఆర్ - ఎర్రమంజిల్ | ఎఎంఆర్ - మౌలాలి | సినీమార్ట్ - ఆర్.సి.పురం
పివిఆర్ - మూసారంబాగ్ | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | స్కైమాల్ - సనత్‌నగర్ | ఏషియన్‌రాధిక - కాప్రా
ఐకాన్ - హైటెక్ సిటీ | ప్లాటినమ్ - గచ్చిబౌలి | జెపి ఎ/సి - చందానగర్
ATRIUM మాల్ -గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | షా కాంప్లెక్స్ - చింతల్
లులు మాల్ - కూకట్‌పల్లి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | మరియు మీ అభిమాన థియేటర్లలో
డి.ఎస్.ఎల్. - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
మంత్రామాల్ - అత్తాపూర్ | సిటీ స్క్వేర్ - ఉప్పల్

కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ

- ఆరు గ్యారెంటీల్లో కోతలే
- ఆ పార్టీని బొంద పెట్టాలి
- ఎంపీ బండి సంజయ్

హుజూరాబాద్ టౌన్, మార్చి 3 : కాంగ్రెస్ దోఖాబాజ్ పార్టీ అని, వంద రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిందని బీజేపీ నేత, ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. రెండో విడుత ప్రజాహిత యాత్రలో భాగంగా ఆదివారం కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ పట్టణంతోపాటు హుజూరాబాద్, సైదాపూర్ మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్యారెంటీలకు కోతలు పెడుతూ ప్రజలను మోసగిస్తున్నదని మండిపడ్డారు. మరో పది రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని, అప్పుడు మళ్లీ ఓటేస్తే ఆరు గ్యారెంటీలు ఇస్తామని డ్రామాలు చేస్తారని దుయ్యబట్టారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలే ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల తోపాటు ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే రూ.5లక్షల కోట్లు అవసరమని, ఆ నిధులు ఎక్కడినుంచి తెస్తారో రేవంత్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

రద్దీ ఎక్కువైంది.. సీట్లు లేవు!

- ఆర్టీసీ బస్సెక్కిన మంత్రి పొన్నంతో ప్రయాణికుల మొర
- బస్సులు పెంచి, ఉద్యోగులకు పీఆర్సీ ఇస్తామని హామీ

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహిళలకు ఉచిత ప్రయాణం' అమలు తీరుతెన్నులు తెలుసుకునేందుకు ఆర్టీసీ బస్సెక్కిన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రయాణికులు సమస్యలతో స్వాగతం పలికారు. కండక్టర్ సైతం ఉచిత బస్సు ప్రయాణంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఏకరువు పెట్టాడు. మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ఆదివారం హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ బయలుదేరారు. మధ్యలో ఆర్టీసీ బస్సెక్కి ప్రయాణికులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మంత్రికి పలు సమస్యలు విన్నవించారు. ఉచిత బస్సు ప్రయాణంతో బస్సు ల్లో రద్దీ ఎక్కువైందని తెలిపారు. కిక్కిరిస్తున్న బస్సుల్లో ప్రయాణించడం ఇబ్బందిగా ఉందని చెప్పారు. స్పందించిన మంత్రి త్వరలోనే మరో వెయ్యి కొత్త బస్సులు వస్తున్నాయని, ఎవరికీ ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చారు. కండక్టర్ సైతం పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగులకు పీఆర్సీని అమలు చేసే విషయం పై ప్రభుత్వం చర్చిస్తున్నదని పొన్నం తెలిపారు. సంస్థలో అవసరమైన ఉద్యోగ నియామకాలు సైతం చేపడుతున్నామని చెప్పారు.

నేడు ఆటోడ్రైవర్లతో పొన్నం చర్చలు

ఆటో కార్మిక సంఘాల నాయకులతో సోమవారం సాయంత్రం మంత్రి పొన్నం సమావేశం కానున్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఉపాధి కోల్పోయామని ఆటోడ్రైవర్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విషయం తెల్సిందే.

SUPER HIT... నేడే చూడండి

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30, 6.30, 9.30 | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 2.00,6.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15, 6.15, 9.15 | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15,2.15 | భుజంగ ఎ/సి - జీడిమెట్ల 2.00,6.00
తాక్కూరి 70 ఎంఎం ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00 | లక్ష్మీకళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.30,3.00,8.00 | సుధ - శాలిబండ 4.35PM | ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి
ఆర్.కె - బంజారాహిల్స్ 1.40PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00PM | ఎఎఎ - అమీర్‌పేట్ 10.50,4.40PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 5.25PM | మీరజ్ - ఐడిపిఎల్ 11.00PM | సిటీ స్క్వేర్ - ఉప్పల్ 10.45,7.35PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50PM | మీరజ్ - చందానగర్ 11.00PM | టివోలి - సికింద్రాబాద్ 11.30,7.40PM
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.30PM | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.20PM | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,10.35PM
గలేరియా - పంజాగుట్ట 5.15PM | లక్ష్మీనరసింహ - మియాపూర్ 5.00PM | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 7.30PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 8.05PM | ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.30PM | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,6.00PM
పివిఆర్ - మూసారంబాగ్ 2.20PM | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.45,4.40PM | షా - చింతల్ 11.302.30PM
ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 5.30PM | ఎం.పి.మాల్ - కాచిగూడ 1.35PM | లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30PM
ఐకాన్ - హైటెక్ సిటీ 5.15PM | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 1.30PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.45PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 2.05PM | అశోక - వై.జంక్షన్ 2.10PM | ఏషియన్‌రాధిక - కాప్రా 4.25PM
ఎస్2 - మల్లాపూర్ 1.30PM | ఎఎంఆర్ - మౌలాలి 10.45,4.15PM | జెపి - చందానగర్ 10.35,4.35PM
లులు మాల్ - కూకట్‌పల్లి 1.40PM | ఎఎంబి - గచ్చిబౌలి 10.45,4.45PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 4.35PM
CCPL - మల్కాజ్‌గిరి 1.05PM | ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్ | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.40,1.30,10.25
డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 1.55PM | స్కైమాల్ ఎ/సి - సనత్‌నగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15,4.15PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.45PM

జెమిని 70 ఎ/సి - వరంగల్ | యస్‌ఆర్ శ్రీనివాస - మంథని | శ్రీరమణ - నాగర్‌కర్నూల్ | తిరుమల ఎ/సి - ములుగు
ఏషియన్‌శ్రీదేవి - హన్మకొండ | గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్ | విట్రోస్ సినిప్లెక్స్ - మిర్యాలగూడ | లక్ష్మీ ఎ/సి - కోరుట్ల
పివిఆర్‌యస్2 - వరంగల్ | పివిఆర్‌వేణు - నిజామాబాద్ | అలంకార్ ఎ/సి - సూర్యాపేట్ | వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట్
తిరుమల - కరీంనగర్ | పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్ | జ్యోతి ఎ/సి - సదాశివపేట్
రాజేష్ - గోదావరిఖని | ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్ | విష్ణురామ్ ఎ/సి - కోదాడ | యాదగిరి ఎ/సి - గజ్వేల్
దుర్గాకళామందిర్ - జగిత్యాల | శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి | రామకృష్ణ ఎ/సి - నకిరేకల్ | వసుంధర ఎ/సి - భువనగిరి
అన్నపూర్ణ - హుజూరాబాద్ | ప్రతిమ - కరీంనగర్ | నటరాజ్ ఎ/సి - ఆదిలాబాద్ | పూర్ణిమ ఎ/సి - రాయచూర్
మురళికృష్ణ - జమ్మికుంట | మల్టీప్లెక్స్ - గద్వాల్ | జెమిని - మంచిర్యాల | మిరజ్ ఎ/సి - రాయచూర్
శివరామకృష్ణ - వేములవాడ | మహేశ్వరి - నారాయణపేట్ | ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి | కనకదుర్గ ఎ/సి - గంగావతి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్ | శ్రీసాయిరామ్ - అచ్చంపేట్ | జయడీలక్స్ ఎ/సి - పరకాల | కొండాలిసంగమేశ్వర - సింధనూర్

రైతు మెడకు అప్పుల 'ఉరి'

- సాగుకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించిన పోడు రైతు
- కుమారుడి వైద్య ఖర్చులకూ అప్పులు
- పంట చేతికి రాక బలవన్మరణం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదకర ఘటన

భద్రాద్రి జిల్లా సేవ్యాతండాలో రోదిస్తున్న మృతుడు ఆమ్రు కుటుంబ సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 3 (నమస్తే తెలంగాణ): పంట పెట్టుబడి కోసం అప్పులు చేసి.. నాలుగెకరాల్లో మిర్చి సాగు ప్రారంభించాడు.. ఆరుగాలం శ్రమించాడు.. కానీ కాలం కలిసి రాలేదు.. పంటను చీడపీడలు ఆశించాయి.. కొంత పంట సాగునీరు అందక ఎండిపోయింది. చేతికొచ్చిన దిగుబడితో ఆర్థికపరమైన కష్టాలు తీరక, కుటుంబ పోషణ భారం కావడంతో గత్యంతరం లేని పరిస్థితిలో బలన్మరణానికి పాల్పడ్డాడు. ఈ హృదయ విదారక ఘటన శనివారం భద్రాద్రి జిల్లా ఇల్లెందు మండలం ధనియాలపాడు పంచాయతీ పరిధిలోని సేవ్యాతండాకు చెందిన రైతు ఆంగోత్ ఆమ్రు (52). ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అసలే పేదరికం. ఆపై కుటుంబ పెద్ద మరణం. ఏం చేయాలో దిక్కుతోచక ఆ కుటుంబం రోడ్డున పడింది. 'మాకింక దిక్కెవరు? మా కష్టాలు ఎవరు తీరుస్తారు?' అంటూ ఆదివారం ఆమ్రు కుటుంబ సభ్యులు విలపించిన తీరు అక్కడున్న వారిని సైతం కన్నీరు పెట్టించింది.

బలవన్మరణానికి కారణమిదే..

సేవ్యాతండాకు చెందిన ఎన్నో కుటుంబాలు బతుకు దెరువు కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాయి. ఇదే కోవలో ఆమ్రు కుటుంబం కూడా గతంలో బతుకు దెరువును వెతుక్కుంటూ హైదరాబాద్ వెళ్లింది. కేసీఆర్ సర్కార్ వచ్చిన తర్వాత వ్యవసాయానికి పూర్వవైభవం రావడం, స్థానికంగా పని దొరుకుతుండటంతో ఆ కుటుంబం తిరిగి స్వగ్రామానికి వచ్చింది. నిరుడు కేసీఆర్ ప్రభుత్వం పోడు పట్టాలు ఇచ్చిన తర్వాత ఆమ్రు కుటుంబం ఎంతో సంతోషించింది. దర్జాగా ఇక సాగు చేసుకోవచ్చని భావించింది. ఆమ్రు తనకున్న రెండెకరాలతోపాటు మరో రెండెకరాలు కౌలుకు తీసుకుని ఈ సీజన్‌లో మిర్చి సాగు చేశాడు. కొంత కాలం తర్వాత పంటను చీడపీడలు ఆశించాయి. ఉన్నట్టుండి బోర్లు ఎండిపోయాయి. పంటను కాపాడుకోవడానికి రైతు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద రూ.3 లక్షల వరకు అప్పు చేశాడు. పంట అంతో ఇంతో చేతికొచ్చింది. ఇటీవల మొదటిసారి తీత పంటను తీశాడు. దిగుబడిలో తాలు మిర్చినే ఎక్కువగా ఉన్నది. ఇదో సమస్య అయితే.. మరో వైపు ఆమ్రు కుమారుడు వీరన్న కొన్నేండ్ల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. అతడికి భార్యా ఇద్దరు పిల్లలు. రక్త కణాలు పడిపోయి వీరన్న ఇటీవల చావు అంచుల దాకా వెళ్లి వచ్చాడు. కుమారుడిని కాపాడుకునేందుకు ఆమ్రు మళ్లీ కొంత అప్పు చేయాల్సి వచ్చింది. ఇక అప్పులు తీరవని నిర్ణయించుకుని రైతు ఇంట్లోని దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

మాకు దిక్కెవరు?

"మా కుటుంబం వ్యవసాయం మీదే బతుకుతుంది. పోడు చేసుకుంటేనే కడుపు నిండుతాది. ఏడాదిలో బోర్లన్నీ ఎండిపోయినయి. వానకాలంలోనే పంటలు సాగు చేయాల్సిన పరిస్థితి. మరోవైపు మిర్చి పంటకు తెగుళ్లు పట్టాయి. తోట చేతికి రాలేదు. నా భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. చూడడానికి ఒక్క నాయకుడు కూడా రాలేదు. ఒక్క అధికారి రాలేదు. మమ్మల్ని ఎవరు పట్టించుకుంటరు. మాక్కు దిక్కెవరు?. - కౌసల్య, మృతుడి భార్య

వరంగల్ జిల్లా అప్పల్‌రావుపేటలో విషాదంలో మునిగిన భిక్షపతి భార్య, కూతురు, కుమారులు

బలవన్మరణమే దిక్కాయే!

- 12 లక్షల అప్పు తీరక.. కొత్త అప్పు పుట్టక అప్పల్‌రావుపేటలో రైతు ఆత్మహత్య
- తల్లడిల్లుతున్న బాధిత కుటుంబం

నెక్కొండ, మార్చి 3: పేరుకే రెండున్నరల ఎకరాల భూమి.. చెరువు అలుగుపడినప్పుడల్లా వరద ముంపులోనే పంటలు.. ఫలితం చేలో క్రమేపి దమ్ముపోతూ దిగుబడి నానాటికి తగ్గుముఖం.. అయినా గుండెల నిండా ఆశలు నింపుకొన్న ఆ రైతు.. గీతకార్మిక వృత్తికి తోడు పుట్టుకతోనే మొదలెట్టిన వ్యవసాయాన్ని గంపెడాశతో సాగుచేస్తూ ఏటికేడు అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్‌రావుపేటలో శనివారం ఉరేసుకొని తనువు చాలించిన మందపురి భిక్షపతి (48) కుటుంబ సభ్యులను ఆదివారం 'నమస్తే తెలంగాణ' పలకరిస్తే కన్నీటి ధారలే కానవచ్చాయి. భిక్షపతి కుటుంబానికి చెరువు వరదపారే ప్రాంతంలో రెండున్నర ఎకరాల సాగుభూమి ఉన్నది. మృతుడికి భార్య సునీతతోపాటు నలుగురు సంతానం. వీరిలో అమ్మాయి వివాహం చేయగా, ముగ్గురు కొడుకుల్లో ఇద్దరు డిగ్రీ చదువుతుండగా, పెద్దకుమారుడు ప్రైవేటుగా పనిచేసుకుంటున్నాడు. పెద్దకుటుంబం కావడంతో కుటుంబ పోషణ భారం కాసింత ఎక్కువే. ఐదేండ్ల కిందట గ్రామంలో అప్పు తెచ్చుకొని ఇల్లు కట్టుకున్నాడు. కొద్దోగొప్పో బకాయిలు చెల్లిస్తూ పంట సీజన్‌లో అప్పులు తెస్తూ వ్యవసాయాన్ని నెట్టుకొచ్చాడు. రెండెకరాలు అమ్మి అమ్మాయి పెండ్లి చేశాడు.ఖర్చులకు తగ్గట్టు ఆదాయం లేక నానాటికి అప్పులభారం పెరుగుతూ వచ్చింది. ఓవైపు అప్పులు తీరేందుకు తాళ్లు ఎక్కుతూ గీతకార్మిక వృత్తిని కొనసాగిస్తూనే మరోవైపు అర ఎకరం భూమిని సాగు చేస్తున్న ఫలితం లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చేసేదేమిలేక భూమి అమ్మిన ఆసామికే గోడువెల్లబోసుకొని ఆ రెండు ఎకరాలను సైతం కౌలుకు తీసుకొని రెండున్నర ఎకరాల్లో వరిని మూడేండ్లుగా పండిస్తూ వచ్చాడు. ఇది బెడిసి కొట్టడంతో మళ్లీ కౌలు వదులుకొని నిరుడి నుంచి అర ఎకరం మాత్రమే సాగుచేస్తున్నాడు. ఇల్లు కట్టేందుకు, పిల్ల పెండ్లికి, వ్యవసాయ అప్పులు, దవాఖాన ఖర్చులు, కుటుంబ పోషణ ఇలా అన్నీ కలిసి దాదాపు రూ.12 లక్షల వరకు అప్పులయ్యాయని తెలుస్తున్నది. గీత కార్మిక సంఘంలోనూ చిట్టీ బాపతు డబ్బులు కట్టాల్సి ఉం డగా ఎక్కడా కొత్తగా అప్పు పుట్టకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉరేసుకొని ఆ రైతు బలవన్మరణం పాలయ్యాడు. అప్పుల ఊబిలో ఉన్న ఆ రైతు కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

బీజేపీ పాలనలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ అగ్రనేత ప్రదీప్‌సింగ్ ఠాగూర్



ఖమ్మం, మార్చి 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): పదేండ్ల బీజేపీ పాలనలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యమయ్యాయని, పాలనలో నియంతృత్వం వచ్చేసిందని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ అగ్రనేత ప్రదీప్‌సింగ్ ఠాగూర్ అన్నారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎంఎల్), సీపీఐ (ఎంఎల్) ఆర్‌ఐ పార్టీలన్నీ కలిసి సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్‌గా ఏర్పడిన సందర్భంగా ఆదివారం ఖమ్మం నగరంలోని పెవిలియన్ మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. అంతకుముందు నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విప్లవ పార్టీలు చేసిన తప్పిదాలను ఇప్పటికే గుర్తించాయని, ఆ తప్పిదాలను సరిచేసుకునేందుకే ఒక్కటైనట్టు చెప్పారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై మున్ముందు బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. వామపక్ష పార్టీల్లో చీలికల కారణంగా ఉద్యమాలు బలహీనమైనట్టు తెలిపారు. నేడు వామపక్షవాదులంతా ఒక్కటై ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. కేంద్రంలోని బీజేపీ పాలనపై గొంతెత్తిన వారిపై రాజ్యాంగ వ్యవస్థలను ప్రయోగించడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాల్ దేవ్, సంజయ్ సింఘ్వీ, ధినిష్ గోహైన్, కేజీ రాంచందర్, కే రమ, ఆర్ చంద్రశేఖర్, గుమ్మడి నర్సయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, పూజారి, జీవన్‌కుమార్, రవిబాబు, నెట్కార్, త్రివేది పాల్గొన్నారు.

ఇంధన పొదుపులో బీఈఈ కృషి

హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): ఇంధన పొదుపులో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) విశేషకృషి చేస్తున్నది. బీఈఈ 22వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ జనరల్ అభయ్ భాక్రే మాట్లాడుతూ.. ఇంధన సామర్థ్యం రంగంలో సాధించిన విజయాలను వెల్లడించారు. బీఈఈ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు ద్వారా 2022-23 సంవత్సరంలో 50.98 మిలియన్ టన్నుల చమురు (ఎంటీవోఈ)తో సమానమైన ఇంధనాన్ని ఆదా చేసినట్టు వివరించారు. 24.68 ఎంటీవోఈ థర్మల్ విద్యుత్తును కూడా పొదుపు చేశామని తెలిపారు. మొత్తంగా 306,55 మిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించినట్టు చెప్పారు. కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి ఆర్కే సింగ్ తదితరులు బీఈఈని అభినందించారు.

పేదల అసైన్డ్ భూములు గుంజుకుంటారా?

- మానవ హక్కుల వేదిక ఆగ్రహం



హైదరాబాద్, మార్చి 3 (నమస్తే తెలంగాణ): మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం పేదలకు చెందిన అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకోవాలనే యోచనను ప్రభుత్వం విరమించుకోవాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం అప్పాయిపల్లిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు నిర్ణయాన్ని తక్షణమే మార్చుకోవాలని కోరింది. మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయకర్త వసంత లక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నేతృత్వంలోని కమిటీ ఆదివారం అప్పాయిపల్లిలోని బాధితులను కలిసి వివరాలను సేకరించింది. గ్రామంలోని సర్వే నంబర్ 19లో 75 ఎకరాల భూమిని 1972లో 47 కుటుంబాలకు నాటి ప్రభుత్వం అసైన్డ్ పట్టాలు అందించిందని వారు పేర్కొన్నారు. మూడు తరాలుగా ఆ భూమిపై ఆధారపడి 150 నిరుపేద కుటుంబాలు జీవిస్తున్నాయని తెలిపారు. మెడికల్ కాలేజీ కోసం ప్రభుత్వం ఆ భూమిని సేకరించడం అన్యాయమని విమర్శించారు. ఒక్క నియోజకవర్గం కోసమే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఆలోచనే పెద్ద తప్పు అని, దాని ద్వారా ఆ ప్రాంత ప్రజలకు గానీ, విద్యార్థులకుగానీ ఎటువంటి ప్రయోజనం కలగబోదని స్పష్టం చేశారు. కొడంగల్ పరిసరాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్నదని, అక్కడ నిమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ దవాఖాన కట్టాలని సూచించారు. కార్యక్రమంలో వేదిక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కన్వీనర్ బొల్లి ఆదరాజు, హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సంజీవ్, వెంకటనారాయణ, రోహిత్, మధు పాల్గొన్నారు.

BLOCKBUSTER ENTERTAINER

సప్తగిరి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సంగీత - ఆర్.సి.పురం 6.00,9.00 | విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 3.20,8.10PM | CCPL - మల్కాజ్‌గిరి 3.40PM | ప్లాటినమ్ - గచ్చిబౌలి 12.30PM
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45PM | డి.ఎస్.ఎల్. ఎ/సి - ఉప్పల్ 5.00PM | సిటీ స్క్వేర్ - ఉప్పల్ 7.30PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40PM | మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 11.00PM | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00AM
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.05PM | మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.45PM | సినీప్లానెట్ - కొంపల్లి 4.30PM
గలేరియా - పంజాగుట్ట 1.40PM | మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 4.50PM | ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.30PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.55PM | మీరజ్ - చందానగర్ 1.30,4.50PM | ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.45,9.30PM
పివిఆర్ - మూసారంబాగ్ 1.55PM | ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 10.30PM | సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.30PM
ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 8.00PM | ఎఎంబి - గచ్చిబౌలి 1.15,10.30PM | జెపి - చందానగర్ 1.30,7.15PM
ఐకాన్ - హైటెక్ సిటీ 1.00PM | ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.40PM | ఎం.జె.ఆర్ - నారపల్లి 1.40,7.30PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.50 | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 7.40PM | లక్ష్మీకళ - మూసాపేట్ 9.15PM
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 4.00PM | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 4.50PM | షా కాంప్లెక్స్ - చింతల్ 6.00PM
లులు మాల్ - కూకట్‌పల్లి 4.15PM | అశోక - వై.జంక్షన్ 1.10PM | జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 1.45PM
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 4.30PM

రాధిక ఎ/సి - వరంగల్ | శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని | వి.శాంతి ఎ/సి - కామారెడ్డి | విట్రోస్ సినిప్లెక్స్ - మిర్యాలగూడ
పివిఆర్ ఎస్2 సినిమా - వరంగల్ | బాలాజీ ఎ/సి - జగిత్యాల | ఎవిడి తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్ | ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | విజయ - నిజామాబాద్ | శ్రీరామ 70 ఎ/సి - వనపర్తి | జెమిని గోల్డ్ - మంచిర్యాల
అమృత ఎ/సి - హన్మకొండ | గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్ | మల్టీప్లెక్స్ - గద్వాల్ | పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
శ్రీతిరుమల - ఖమ్మం | పివిఆర్ వేణు - నిజామాబాద్ | నటరాజ్ ఎ/సి - నల్గొండ | మిరజ్ ఎ/సి - రాయచూర్
మమత ఎ/సి - కరీంనగర్ | పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్